# కీర్తన 69

ప్రధాన గాయకునికి. పోషన్నీయులను రాగము మీద పాడదగినది. దావీదు కీర్తన

దేవా, జలములు నా ప్రాణముమీద పొర్లుచున్నవి నన్ను రక్షింపుము
2 నిలువకయియ్యని అగాధమైన దొంగ ఊబిలో నేను దిగిపోవుచున్నాను. అగాధ జలములలో నేను
దిగబడియున్నాను.వరదలు నన్ను ముంచివేయబడుచున్నవి
3 నేను మొఱ్ఱపెట్టుటచేత ఆలసియున్నాను నా గొంతుక యెండపోయెను. నా దేవునికొరకు కనిపెట్టుటచేత
నా కన్నులు క్షీణించిపోయెను
4 నిర్నిత్తముగా నామీద పగపట్టువారు. నా తలవెండ్రుకంటె విస్తారముగా ఉన్నారు. అబద్ధమునుబట్టి నాకు
శత్రువులై నన్ను సంహరింపగోరువారు అనేకులు. నేను దోచుకొననిదానిని నేను ఇచ్చుకొన వలసి వచ్చెను
5 దేవా, నా బుద్ధిహీనత నీకు తెలిసేయున్నది, నా అపరాధములు నీకు మరుగైనవి కావు.
6 ప్రభువా, సైన్యములకధిపతివగు యెహోవా, నీకొరకు కనిపెట్టుకొనువారికి నావలన సిగ్గు
కలుగనియ్యకుము. ఇశ్రాయేలు దేవా, నిన్ను వెదకువారిని నావలన అవమానము నొందనియ్యకుము
7 నీ నిమిత్తము నేను నిందనొందినవాడనైతిని; నీ నిమిత్తము సిగ్గు నా ముఖమును కప్పెను.
8 నా సహోదరులకు నేను అన్యుడనైతిని; నా తల్లి కుమారులకు పరుడనైతిని
9 నీ యింటినిగూర్చిన ఆసక్తి నన్ను భక్షించియున్నది; నిన్ను నిందించినవారి నిందలు నామీద పడియున్నవి.
10 ఉపవాసముండి నేను కన్నీరు విడువగా అది నాకు నిందాస్పదమాయెను.
11 నేను గోనెపట్ట వస్త్రముగా కట్టుకొనినప్పుడు వారికి హాస్యాస్పదుడనైతిని.
12 గుమ్మములలో కూర్చుండువారు నన్ను గూర్చి మాటలాడుకొందురు; త్రాగుబోతులు నన్ను గూర్చి పాటలు
పాడుదురు
13 యెహోవా, అనుకూల సమయమున నేను నిన్ను ప్రార్థించుచున్నాను. దేవా, నీ కృపాబాహుళ్యమునుబట్టి నీ
రక్షణ సత్యమునుబట్టి నాకుత్తరమిమ్ము
14 నేను దిగిపోకుండ ఊబిలోనుండి నన్ను తప్పించుము; నా పగవారిచేతిలోనుండి అగాధ జలములలోను
నుండి నన్ను తప్పించుము.
15 నీటివరదలు నన్ను ముంచనియ్యకుము; అగాధసముద్రము నన్ను మ్రింగనియ్యకుము
గుంట నన్ను మ్రింగనియ్యకుము.
16 యెహోవా, నీ కృప ఉత్తమత్వమునుబట్టి నాకు ఉత్తరమిమ్ము; నీ వాత్సల్యబాహుళ్యతనుబట్టి నాతట్టు
తిరుగుము.
17 నీ సేవకునికి విముఖడవై యుండకుము; నేను ఇబ్బదిలోనున్నాను త్వరగా నాకు ఉత్తరమిమ్ము.
18 నాయొద్దకు సమీపించి నన్ను విమోచింపుము. నా శత్రువులను చూచి నన్ను విడిపింపుము.

19 నిందయు సిగ్గును అవమానమును నాకు కలిగెనని నీకు తెలిసియున్నది; నా విరోధులందరు నీకు
కనబడుచున్నారు.
20 నిందకు నా హృదయము బద్దలాయెను నేను బహుగా కృశించియున్నాను; కరుణించువారికొరకు
కనిపెట్టుకొంటినిగాని యెవరును కానరారైరి.
21 వారు చేదును నాకు ఆహారముగా పెట్టిరి; నాకు దప్పియైనప్పుడు చిరకను త్రాగనిచ్చిరి.
22 వారి భోజనము వారికి ఉరిగా నుండును గాక; వారు నిర్భయులై యున్నప్పుడు అది వారికి ఉరిగా
నుండును గాక.
23 వారు చూడకపోవునట్లు వారి కన్నులు చీకటి కమ్మును గాక; వారి నడుములకు ఎడతెగని వణకు
పుట్టించుము.
24 వారిమీద నీ ఉగ్రతను కుమ్మరించుము; నీ కోపాగ్ని వారికి పట్టుకొనును గాక
25 వారి పాళెము పాడవును గాక; వారి గుడారములలో ఎవడును ఉండకపోవును గాక
26 నీవు మొత్తినవానిని వారు తరుముచున్నారు; నీవు గాయపరచినవారి వేదనను వివరించుచున్నారు
27 దోషముమీద దోషము వారికి తగులనిమ్ము; నీ నీతి వారికి అందనీయకుము
28 జీవగ్రంథములోనుండి వారి పేరును తుడుపు పెట్టుము; నీతిమంతుల పట్టీలో వారి పేరులు వ్రాయకుము.
29 నేను బాధపడినవాడనై వ్యాకులపడుచున్నాను; దేవా, నీ రక్షణ నన్ను ఉద్ధరించును గాక.
30 కీర్తనలతో నేను దేవుని నామమును స్తుతించెదను; కృతజ్ఞతాస్తుతులతో నేనాయనను ఘనపరచెదను
31 ఎద్దుకంటెను, కొమ్ములును డెక్కలునుగల కోడెకంటెను అది యెహోవాకు ప్రీతికరము
32 బాధపడువారు దాని చూచి సంతోషించుదురు; దేవుని వెదకువారలారా, మీ ప్రాణము తెప్పరిల్లును గాక.
33 యెహోవా దరిద్రుల మొఱ్ఱ ఆలకించువాడు; ఖైదులో నుంచబడిన తన వారిని ఆయన తృణీకరించువాడు
కాడు.
34 భూమ్యాకాశములు ఆయనను స్తుతించును గాక; సముద్రములును వాటియందు సంచరించు సమస్తమును
ఆయనను స్తుతించును గాక
35 దేవుడు సీయోనును రక్షించును ఆయన యూదా పట్టణములను కట్టించును; జనులు అక్కడ నివసించెదరు
అది వారివశమగును.
36 ఆయన సేవకుల సంతానము దానిని స్వతంత్రించుకొనును. ఆయన నామమును ప్రేమించువారు
అందులో నివసించెదరు

# Psalm 69

1 Save me, O God; for the waters are come in unto my soul.

2 I sink in deep mire, where there is no standing: I am come into deep waters, where the floods overflow me.

3I am weary of my crying: my throat is dried: mine eyes fail while I wait for my God.

4They that hate me without a cause are more than the hairs of mine head: they that would destroy me, being mine enemies wrongfully, are mighty: then I restored that which I took not away.

5O God, thou knowest my foolishness; and my sins are not hid from thee.

6Let not them that wait on thee, O Lord GOD of hosts, be ashamed for my sake: let not those that seek thee be confounded for my sake, O God of Israel.

7Because for thy sake I have borne reproach; shame hath covered my face.

8I am become a stranger unto my brethren, and an alien unto my mother's children.

9For the zeal of thine house hath eaten me up; and the reproaches of them that reproached thee are fallen upon me.

10When I wept, and chastened my soul with fasting, that was to my reproach.

11I made sackcloth also my garment; and I became a proverb to them.

12They that sit in the gate speak against me; and I was the song of the drunkards.

13But as for me, my prayer is unto thee, O LORD, in an acceptable time: O God, in the multitude of thy mercy hear me, in the truth of thy salvation.

14Deliver me out of the mire, and let me not sink: let me be delivered from them that hate me, and out of the deep waters.

15Let not the waterflood overflow me, neither let the deep swallow me up, and let not the pit shut her mouth upon me.

16Hear me, O LORD; for thy lovingkindness is good: turn unto me according to the multitude of thy tender mercies.

17And hide not thy face from thy servant; for I am in trouble: hear me speedily.

18Draw nigh unto my soul, and redeem it: deliver me because of mine enemies.

19Thou hast known my reproach, and my shame, and my dishonour: mine adversaries are all before thee.

20Reproach hath broken my heart; and I am full of heaviness: and I looked for some to take pity, but there was none; and for comforters, but I found none.

21They gave me also gall for my meat; and in my thirst they gave me vinegar to drink.

22Let their table become a snare before them: and that which should have been for their welfare, let it become a trap.

23Let their eyes be darkened, that they see not; and make their loins continually to shake.

24 Pour out thine indignation upon them, and let thy wrathful anger take hold of them.

25 Let their habitation be desolate; and let none dwell in their tents.

26 For they persecute him whom thou hast smitten; and they talk to the grief of those whom thou hast wounded.

27 Add iniquity unto their iniquity: and let them not come into thy righteousness.

28 Let them be blotted out of the book of the living, and not be written with the righteous.

29 But I am poor and sorrowful: let thy salvation, O God, set me up on high.

30 I will praise the name of God with a song, and will magnify him with thanksgiving.

31 This also shall please the LORD better than an ox or bullock that hath horns and hoofs.

32 The humble shall see this, and be glad: and your heart shall live that seek God.

33 For the LORD heareth the poor, and despiseth not his prisoners.

34 Let the heaven and earth praise him, the seas, and every thing that moveth therein.

35 For God will save Zion, and will build the cities of Judah: that they may dwell there, and have it in possession.

36 The seed also of his servants shall inherit it: and they that love his name shall dwell therein.